క్లుప్తంగా

మార్కెట్ కార్యదర్శికి వినతి

చిట్యాల: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మించిన షాపుల అద్దె వేలం పాట షరతులు, నిబంధనలు, పేదలకు ఇబ్బందిగా మారాయని, వాటిని సవరించి టెండర్ నిర్వహించాలని కోరుతూ సీపీఎం నాయకులు గురువారం చిట్యాల వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి జానయ్యకు వినతిపత్రం అందజేశారు. వేలంపాటలో దరఖాస్తు ఫారం ధర, టెండర్ దరావత్ తగ్గించాలన్నారు. కింద షాపులను రూ.మూడు వేలకు, పై అంతస్తు షాపులను రూ.రెండు వేల అద్దెకు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, నాయకుడు శీలా రాజయ్య పాల్గొన్నారు.

నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

కట్టంగూర్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కట్టంగూర్ మండలంలో 2024–25 ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన పనులకుగాను సామాజిక తనిఖీ ప్రజావేదిక శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నిర్వహించనున్నట్లు కట్టంగూర్ ఎంపీడీఓ జ్ఞాన ప్రకాష్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధిహామీ కూలీలు, సిబ్బంది సకాలంలో హాజరుకావాలని కోరారు.

ఉప ఎన్నిక ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

నకిరేకల్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు కోసం గురువారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 314, 315, 316 పోలింగ్ బూత్‌లలో ఆయన ప్రచారం చేశారు.

స్నేహితుడి కూతురు వివాహానికి చేయూత



నగదు అందజేస్తున్న సిగ స్వామి మిత్రులు

నార్కట్‌పల్లి: మండలంలో చిన్న నారాయణపురం గ్రామానికి చెందిన సిగ స్వామిగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన కూతురు పెళ్లి జరగాల్సి ఉంది. కాగా సిగ స్వామితో కలిసి 1987–88 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన మిత్రులంతా కలిసి రూ.36 వేలు ఆర్థిక సాయాన్ని గురువారం సిగ స్వామి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బండారు రాంబాబు, బాశెట్టి శ్రీనివాస్, సిగ యాదయ్య గౌడ్, నడింపెల్లి వెంకన్న, కుందూరు మోహన్‌రెడ్డి, బండారు శ్రీనివాస్, టీజీ లింగంగౌడ్ పాల్గొన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వినతి

నల్లగొండ టౌన్: మున్సిపల్ సిబ్బంది, మీ సేవ నిర్వాహకులు లంచాలు తీసుకుని సర్టిఫికెట్లు మంజూరు చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయంలో గురువారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అధికారులు, మీ సేవ కేంద్రాల బాధ్యులు కలిసి ఒక్కో సర్టిఫికెట్‌కు రూ.1500 నుంచి రూ.2000 వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఆయన వెంట గుండాల నరేష్ , పాలాది కార్తిక్, బుర్గు గోపీకృష్ణ, మహేష్, యాదగిరి, లక్ష్మణ్‌లు ఉన్నారు.

వాలీబాల్ జిల్లా జట్టుకు ఎంపిక

గట్టుప్పల్ : మండల పరిధిలోని వెల్మకన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న దోటి బన్నీ వాలీబాల్ జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. ఈ నెల 15న జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన అండర్–14 వాలీబాల్ పోటీల్లో దోటి బన్నీ పాల్గొని ప్రతిభ కనబరిచాడు. విద్యార్థిని ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయులు లింగయ్య, దేవదాసు, చారి మల్లయ్య, మల్లేశ్, సుమ తదితరులు అభినందించారు.

అలుగుపోస్తున్న చెరువులు

చిట్యాల: మండలంలోని పెద్దకాపర్తి పెద్దచెరువు నిండి అలుగు పోస్తుండడంతో అక్కడి నుంచి నీరు చిన్నకాపర్తి గ్రామ పరిధిలోని కోమటిరెడ్డి కుంట, పెద్ద చెరువుల్లోకి వచ్చి చేరింది. దీంతో ఆ చెరువులు కూడా అలుగు పోయడంతో గురువారం గ్రామస్తులు, రైతులు పెద్దచెరువు వద్ద ప్రత్యేక పూజలు చేసి ప్రజాప్రతినిధుల ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో డీసీసీ నాయకుడు కంచర్ల వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్నగౌడ్, మాజీ ఉప సర్పంచ్ రుద్రారపు శ్రీను, బీరం అంజిరెడ్డి పాల్గొన్నారు.

నేడు నెట్‌బాల్ ఎంపిక పోటీలు

నల్లగొండ టూటౌన్: హాలియాలోని టైం స్కూల్‌లో శుక్రవారం అండర్–14, 17 బాల బాలికల ఉమ్మడి జిల్లా స్థాయి నెట్‌బాల్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) కార్యదర్శి విమల గురువారం తెలిపారు. వివరాలకు 9160494743 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ఆకట్టుకున్న ఎకో బజార్

- ఎన్జీ కాలేజీలో పర్యావరణహిత వస్తువుల ప్రదర్శన

రామగిరి(నల్లగొండ): జిల్లా కేంద్రంలోని ఎన్జీ కాలేజీలో క్యాంపస్ ఎకో బజార్ అందరినీ ఆకట్టుకుంది. సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్, నేషనల్ గ్రీన్ కోర్, కళాశాల ఎకో క్లబ్ ఆధ్వర్యంలో కాలేజీ ఆవరణలో గురువారం ఎకో బజార్ నిర్వహించారు. కళాశాల విద్యార్థులు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్‌లో పర్యావరణ వస్తువులను ప్రదర్శించడంతోపాటు వాటిని విక్రయించారు. కార్యక్రమంలో చేతి అల్లికలతో తయారు చేసిన బ్యాగులు, ఆర్గానిక్ కూరగాయలు, ఆహార పదార్థాలు, స్వదేశీ దీపావళి వస్తువులు, చేనేత వస్త్రాలు, మట్టితో తయారు చేసిన పాత్రలు, తృణ ధాన్యాలతో తయారు చేసిన తిను బండారాలను ప్రదర్శించారు. ప్రతిభ కనబరిచిన స్టాల్స్‌కు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఉపేందర్, సురేష్‌గుప్తా, ఎకో క్లబ్ కన్వీనర్ శిరీష, కంబాలపల్లి శివరాణి, డా. సి.సిద్దేశ్‌గౌడ్, డా. డి.కృష్ణ, ఎన్‌సీసీ కేడెట్లు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.



ఎకో బజార్ ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. ఉపేందర్



మట్టితో తయారు చేసిన పాత్రలు



స్టాల్స్‌లో ప్రదర్శించిన వివిధ రకాల ఉత్పత్తులు

ముంపు ముప్పు తప్పేదెన్నడో..!

- ఎప్పుడు వర్షం వచ్చినా నీట మునుగుతున్న శ్మశానవాటిక, డంపింగ్ యార్డు
- తేలియాడుతున్న చెత్తాచెదారం
- అంత్యక్రియలకు ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు



నీట మునిగిన శ్మశానవాటిక, డంపింగ్ యార్డు

తిప్పర్తి : ఇటీవల కురిసిన వర్షాలకు చెత్త డంపింగ్ యార్డు నీట మునిగింది. చెత్త మొత్తం నీటిలో తేలి దుర్వాసన వెదజల్లుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తిప్పర్తి గ్రామ సమీపంలో సర్వారం రోడ్డులో చెత్త డంపింగ్ యార్డును ఏర్పాటు చేశారు. అయితే ఆ డంపింగ్ యార్డును శ్మశానవాటికలో ఏర్పాటు చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు పైన పొలాల నీరు, కుంటల నీరు వచ్చి డంపింగ్ యార్డులో చేరుతోంది. దీంతో డంపింగ్ యార్డు పూర్తిగా నిండి చెత్త పైకి తేలి దుర్వాసన వెదజల్లుతోంది. డంపింగ్ యార్డు సమీపంలోనే తహసీల్దార్ కార్యాలయం, వెటర్నరీ ఆస్పత్రి, విద్యుత్ సబ్‌స్టేషన్, పోలీస్ స్టేషన్ ఇతర ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. దీంతో కార్యాలయాలకు వచ్చే ప్రజలు దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారు. తిప్పర్తి గ్రామ పంచాయతీకి చెందిన చెత్త డంపింగ్ యార్డు శ్మశానవాటిక ఒకే చోటు ఉండడంతో ఎవరైనా చనిపోతే అందులోకి వెళ్లాలంటే ఇబ్బందికరంగా మారింది.

కొద్దిపాటి స్థలంలోనే ఏర్పాటు

సుమారు పది నుంచి పదిహేను గుంటల స్థలంలోనే శ్మశానవాటిక, డంపింగ్ యార్డు, నర్సరీని ఏర్పాటు చేశారు. వీటికి తోడు విద్యుత్ సబ్‌స్టేషన్ పక్కనే ఉండడంతో హైటెన్షన్ లైన్ ద్వారా డంపింగ్ యార్డులో ఎర్త్ వస్తోంది. డంపింగ్ యార్డును గ్రామానికి దూరంగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నివేదిక పంపిస్తాం

చెత్త డంపింగ్ యార్డు వర్షాకాలంలో పొలాల నుంచి వచ్చే వరద నీటితో నిండుతోంది. ఇటీవలే జిల్లా పంచాయతీ అధికారి ఈ స్థలాన్ని పరిశీలించారు. డంపింగ్ యార్డు స్థలం మార్పు దానికి తీర్మానం చేసి నివేదిక పంపిస్తాం.

– నర్సింహస్వామి, తిప్పర్తి పంచాయతీ కార్యదర్శి

ధాన్యం కొనుగోళ్లకు రైతులు సహకరించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



శాలిగౌరారం : అడ్లూరు కొనుగోలు కేంద్రంలో ధాన్యంలో తేమశాతం పరిశీలిస్తున్న కలెక్టర్

శాలిగౌరారం: రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకొచ్చి కొనుగోళ్లు వేగవంతంగా జరిగేలా సహకరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శాలిగౌరారం మండలం అడ్లూరులో పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి రైతుల ఆరబోసిన ధాన్యంలో తేమశాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మిల్లర్లు కావాలని రైతులను, కేంద్రాల నిర్వాహకులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేదిలేదన్నారు. అనంతరం తుడిమిడి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ప్రారంభమైన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కలెక్టర్ వెంట నల్లగొండ ఆర్డీఓ అశోక్‌రెడ్డి, డీఎస్ఓ వెంకటేశ్, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ గోపీకృష్ణ, డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి, డీసీఓ పత్యానాయక్, తహసీల్దార్ వరప్రసాద్, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, డీటీసీఎస్ జ్యోతి, డీపీఎం మోహన్‌రెడ్డి, ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర

కట్టంగూర్ : రైతులు పండించిన ధాన్యం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుత్తా మంజుల అన్నారు. కట్టంగూర్ మండలంలోని బొల్లెపల్లి, పరడ, ఇస్మాయిల్‌పల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు తీసుకువచ్చిన ధాన్యం వేగవంతంగా కొనుగోలు చేయాలని మార్కెటింగ్ అధికారులకు సూచించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి సాగర్, నాయకులు పెద్ది యాదగిరి, పుట్ట నర్సింహారెడ్డి, గుండు పరమేష్, బండారు కృష్ణ పాల్గొన్నారు.

పీహెచ్‌సీ వైద్య సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం



వైద్య సిబ్బందిని ప్రశ్నిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

శాలిగౌరారం : మండల కేంద్రంలోని పీహెచ్‌సీని కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం తనిఖీ చేశారు. మండల వైద్యాధికారితోపాటు వైద్య సిబ్బంది పూర్తిస్థాయిలో లేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పీహెచ్‌సీలో కాన్పులు చేస్తున్నారా అని సిబ్బందిని ప్రశ్నించగా తడబడడంతో ఏం చేస్తున్నారంటూ ఆగ్రహించారు. అనంతరం రక్త పరీక్షల్లో భాగంగా హిమోగ్లోబిన్ పరీక్ష చేసుకునేందుకు ఎంపీడీఓ జ్యోతిలక్ష్మితో కలిసి కలెక్టర్ ప్రయత్నించగా బ్లడ్ కంటైనర్ రోలింగ్ మిషన్ పనిచేయడం లేదని ల్యాబ్ టెక్నీషియన్ తెలుపడంతో రక్త పరీక్షలు జరపడం లేదా అని డీహెచ్ఎంఓకు ఫోన్ చేసి ప్రశ్నించారు. వెంటనే పీహెచ్‌సీలో రక్త పరీక్షల ఆపరేటివ్ సిస్టం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం కేజీబీవీని తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట నల్లగొండ ఆర్డీఓ అశోక్‌రెడ్డి, డీఎస్ఓ వెంకటేశ్, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ గోపీకృష్ణ, డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి, డీసీఓ పత్యానాయక్, తహసీల్దార్ వరప్రసాద్, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, డీటీసీఎస్ జ్యోతి, డీపీఎం మోహన్‌రెడ్డి, వివిధ శాఖల మండల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరం

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



శాలిగౌరారం : సీమంతం కిట్లు అందజేసే కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

శాలిగౌరారం: తల్లిపాలు బిడ్డలకు ఎంతో శ్రేయస్కరమని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శాలిగౌరారం మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవన్‌లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన పోషణ అభియాన్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతం కిట్లు అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడంతోపాటూ వైద్యుల సూచన మేరకు స్వల్పంగా వ్యాయామం చేయాలన్నారు. కార్యక్రమానికి హాజరైన కలెక్టర్‌కు అంగన్‌వాడీ టీచర్లు నుదుట కుంకుమ బొట్టుపెట్టి, చేతికి పూలు, పూల మొక్కలను అందించి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమం అనంతరం అంగన్‌వాడీ టీచర్లు గర్భిణుల కోసం సిద్ధం చేసిన వంటలు, స్వీట్లను రుచిచూశారు. నల్లగొండ ఆర్డీఓ అశోక్‌రెడ్డి, డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ వరప్రసాద్, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, ఎంఈఓ సైదులు, సీడీపీఓ అస్రు అంజుమ్, సూపర్‌వైజర్లు సునిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

చిట్యాల: ఐసీడీఎస్ ఆధ్వర్యంలోని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు, చిన్నారులకు, కిశోర బాలికలకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని డీడబ్ల్యూఓ(జిల్లా మహిళ, శిశు సంక్షేమ శాఖ అధికారి) కృష్ణవేణి అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం చిన్నారులకు అక్షరాభ్యాసం, గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ గర్భిణులు, చిన్నారులు సరైన పోషకాహారం తీసుకోవాలన్నారు. ఐసీడీఎస్ సీడీపీఓ లావణ్య, ఏసీడీపీఓ వెంకటమ్మ, అంగన్‌వాడీ టీచర్లు రేణుక, అండాలు, పద్మ, సునిత, ధనలక్ష్మీ, నాగేంద్ర పాల్గొన్నారు.

నేడు అఖిలపక్ష సమావేశం

మునుగోడు: బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఈ నెల 18న చేపట్టనున్న బంద్‌పై సలహాలు, సూచనలు తీసుకునేందుకు శుక్రవారం మునుగోడులో అఖిల పక్ష పార్టీల, సంఘాల సమావేశం నిర్వహించనున్నట్లు బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గుంటోజు వెంకటచారి తెలిపారు. మండలంలోని అన్ని పార్టీల, సంఘాల నాయకులు హాజరై తమ సలహాలు, సూచనలు అందించాలని కోరారు.

సర్టిఫికెట్ల పంపిణీ

నల్లగొండ: డిసైపిల్ బైబిల్ కోర్సు గ్రాడ్యుయేషన్ (ఒక సంవత్సరం) పూర్తి చేసిన వారికి ఎన్‌టీసీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో గురువారం నల్లగొండలోని జేసీసీ (క్రీస్తు ప్రార్థనా మందిరం)లో డైరెక్టర్ అజయ్‌పాల్ సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో పాస్టర్ ఏసుదాస్, ప్రభువరం, ఐ.రాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణకే షీటీం

తిప్పర్తి : మహిళల రక్షణకే షీటీమ్ ఏర్పాటు చేసినట్లు షీ టీమ్ ఎస్ఐ ఎండీ గౌస్ తెలిపారు. గురువారం తిప్పర్తి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రిన్సిపాల్ అపర్ణ, ఏఎస్ఐ రాంరెడ్డి, హెచ్‌సీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

హిందూ శ్మశానవాటిక లేకపోవడం బాధాకరం



మాట్లాడుతున్న వర్షిత్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్: నల్లగొండలోని 3 వార్డులు గల చర్లపల్లిలో హిందూ శ్మశానవాటిక లేకపోవడం బాధాకరమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి అన్నారు. గురువారం నల్లగొండలో పార్టీ టూటౌన్ ప్రధాన కార్యదర్శి కటకం శ్రీధర్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. శ్మశానవాటిక విషయమై మున్సిపల్ కమిషనర్‌కు విన్నవించినా ఉపయోగం లేకుండా పోయిందన్నారు. గోలి మధుసూదన్‌రెడ్డి , వీరెల్లి చంద్రశేఖర్, పోతపాక లింగస్వామి, పకీరు మోహన్ రెడ్డి, మిర్యాల వెంకటేశం, మహేష్ పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి



కట్టంగూర్ : సీపీఆర్ చేసే విధానాన్ని చూయిస్తున్న డాక్టర్

నకిరేకల్ : కార్డియాక్–సీపీఆర్‌పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల వైద్యాధికారులు వైష్ణవి, హరిశ్రీ సూచించారు. నకిరేకల్‌లోని ఎంపీడీఓ, ప్రభుత్వ జూనియర్ కళాశాల, గురుకు పాఠశాలల్లో గురువారం సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నాలుగు వేల మందిలో ఒకరు కార్డియాక్ అరెస్టుతో చనిపోతున్నారన్నారు. మండల వైద్య సిబ్బంది వి.నర్సింహాచారి. విజయలక్ష్మీ, విజయకుమారి, మన్మథ చారి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కట్టంగూర్: ఆకస్మికంగా వచ్చే గుండెపోటు నుంచి ప్రాణాలను కాపాడేందుకు ప్రతిఒక్కరూ సీపీఆర్ చేసే విధానంపై అవగాహన కలిగి ఉండాలని కట్టంగూర్ పీహెచ్‌సీ డాక్టర్ వెంకటేష్ అన్నారు. కట్టంగూర్ జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు సీపీఆర్‌పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నర్సింహారావు, ఎంఈఓ అంబటి అంజయ్య, ఏఎన్ఎం వరలక్ష్మీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కనగల్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం సీపీఆర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ గాదరి రామకృష్ణ మాట్లాడుతూ సీపీఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో 108 ఈఎంటీ పి.మహేష్‌కుమార్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలి



తిప్పర్తి : ధాన్యం పరిశీలిస్తున్న బీజేపీ నాయకుడు గోలి మధుసూదన్‌రెడ్డి

తిప్పర్తి : రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిండిపోయిందని, నత్తనడకన కాంటాలు వేస్తున్నారని, కొన్ని చోట్ల ధాన్యం కాంటాలు ప్రారంభించలేదని బీజేపీ జాతీయ నాయకుడు గోలి మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం తిప్పర్తి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర వ్యాప్తంగా 8500 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని చెప్పి నేటికి 1200 పైగా కేంద్రాలను ప్రభుత్వం తూతూమంత్రంగా ప్రారంభించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం క్వింటాకు రూ.2389 మద్దతు ప్రకటించిందని, రాష్ట్ర ప్రభుత్వం కొనకపోవడంతో రైతులు క్వింటా ధాన్యం రూ.1600 అమ్ముకోవాల్సి వస్తోందన్నారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకట్‌రెడ్డి, నాయకులు వంగూరి రవి, గుండా వినయ్, గంగాధర్, శివశంకర్, జోగేందర్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన

రామగిరి(నల్లగొండ): ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో నల్లగొండ మండలంలోని రాములబండ కొనుగోలు కేంద్రాన్ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి చాలా రోజులు గడుస్తున్నా అధికార యంత్రాంగం కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు పోలె సత్యనారాయణ, శ్రవణ్, గోపాలు, వెంకన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి

మునుగోడు: వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండా శ్రీశైలం కోరారు. గురువారం కల్వలపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు సాగర్ల మల్లేష్, శివర్ల వీరమల్లు, పర్నె సత్తిరెడ్డి, జక్కలి దేవయ్య, గోలి సైదులు, పర్నె కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి: ఐకేపీ సెంటర్ల ద్వారా రైతుల ధాన్యం కొనుగోలు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

బీసీ రిజర్వేషన్ల సాధనకు ఐక్యంగా పోరాడుదాం



నల్లగొండ టౌన్ : బంద్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీసీ సంఘాల జేఏసీ నాయకులు

నల్లగొండ టౌన్ : బీసీ రిజర్వేషన్ల సాధనకు ఐక్యంగా పోరాడుదామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు, దుడుకు లక్ష్మీనారాయణ అన్నారు. బీసీ జేఏసీ పిలుపు మేరకు ఈ నెల 18న తలపెట్టిన బంద్ పోస్టర్‌ను గురువారం నల్లగొండ పట్టణంలోని ఫంక్షన్ హాల్‌లో వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లపై పార్లమెంట్‌లో చట్టం చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బంద్‌లో అన్ని వర్గాలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. బంద్‌కు విద్యాసంస్థలు, వ్యాపార వర్గాలు, మేధావులు, ఉద్యోగులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాగం వర్షిత్‌రెడ్డి, గండిచెరువు వెంకన్నగౌడ్, శ్రవణ్‌కుమార్, చీర పంకజ్‌యాదవ్, నేలపట్ల సత్యనారాయణ, పిల్లి రామరాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

బంద్‌కు మద్దతు

ఈ నెల 18న జరిగే బీసీ బంద్‌కు మద్దతు ఇస్తున్నామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి తెలిపారు. గురువారం నల్లగొండ పట్టణంలో నిర్వహించిన సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. వలమల్ల ఆంజనేయులు, బరిగెల వెంకటేష్, ముదిగొండ మురళీకృష్ణ, రమావత్ శోభన్‌బాబు, వినయ్, ఉదయ్, విప్లవ్, వినయ్, రాము, హరీష్ పాల్గొన్నారు.

రిజర్వేషన్లకు రాజ్యాంగ హక్కు కల్పించాలి

బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ హక్కు కల్పించాలని బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ అన్నారు. గురువారం నల్లగొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర బంద్‌కు జిల్లా బీసీ ఉద్యోగుల సంఘం పక్షాన సంఘీభావం తెలుపుతున్నామన్నారు. సమావేశంలో విజయ్ చందర్, సాయిబాబా, కొండ శంకర్, నిరంజన్ పాల్గొన్నారు.

ప్రచార పోస్టర్ ఆవిష్కరణ

నకిరేకల్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని రూపొందించి ప్రచార పోస్టర్‌ను నకిరేకల్‌లో గురువారం శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్ వేర్వేరుగా విడుదల చేశారు. కార్యక్రమంలో గజ్జి రవి, అర్రురి వెంకటేశ్వర్లు, బొల్లికొండ లింగయ్య, తిరుగుడు రవి, కాశీరాం, మాచర్ల సైదులు, నూనెకోటి, మామిడి యల్లయ్య, సైదులు పాల్గొన్నారు.

రాష్ట్ర బంద్‌కు మద్దతు

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు సీపీఐఎంఎల్ న్యూడెమాక్రసీ, ప్రజా సంఘాల తరఫున మద్దతు ప్రకటిస్తున్నామని అంబటి చిరంజీవి గురువారం తెలిపారు. బంద్‌లో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నాంపల్లి: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18న నిర్వహించనున్న రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం మండల మహిళా అధ్యక్షురాలు బిరుదోజు యాదమ్మ (ఉష) కోరారు. గురువారం నాంపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశంలో ఇంజమూరి కృష్ణయ్య, పల్లె మల్లేశం, పెద్దయ్య, ముత్యాలు, బాషిపాక లక్ష్మయ్య, కొండల్ పాల్గొన్నారు.

చిట్యాల: రాష్ట్ర బంద్‌కు మద్దతు ఇస్తున్నట్లు నాయీ బ్రాహ్మణ సేవా సంఘం చిట్యాల మండల అధ్యక్షుడు అంశల శ్రవణ్‌కుమార్, మున్సిపాలిటీ అధ్యక్షుడు అమరోజు వెంకటేశం, ప్రధాన కార్యదర్శి అమరోజు శ్రీరాములు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు మద్దతు ఇవ్వాలన్నారు.

కనగల్: ఈ నెల 18న నిర్వహించే రాష్ట్రవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగం లక్ష్మీనారాయణ కోరారు. గురువారం కనగల్‌లో ఆయన మాట్లాడారు. అద్దాల వెంకటయ్య, అంబటి శ్రీను, జానయ్య నగేష్, రమేష్, శంకర్, రాము, ప్రవీణ్, భరత్, విష్ణు, నవీన్, రవి, సాయి పాల్గొన్నారు.

సాదాసీదాగా ఉపాధి హామీ సామాజిక తనిఖీ



సామాజిక తనిఖీలో పాల్గొన్న అధికారులు

మర్రిగూడ : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మర్రిగూడ మండల వ్యాప్తంగా 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి వరకు రూ.6.61 కోట్లతో చేపట్టిన 455 పనులపై గురువారం మండల కేంద్రంలోని ఉపాధిహామీ కార్యాలయం ఎదుట 14వ విడత సామాజిక తనిఖీ నిర్వహించారు. తనిఖీ బృందం సభ్యులు వెల్లడించిన వివరాల ప్రకారం అడిషనల్ డీఆర్‌డీఓ, డాక్టర్ యామిని, విజిలెన్స్ అధికారి వేణుగోపాల్‌రావు మాట్లాడుతూ పనుల్లో అవకతవకలపై ఫీల్డ్ అసిస్టెంట్లకు రూ.1000 జరిమానా, రికవరీ రూ.8,797, టెక్నికల్ అసిస్టెంట్లకు రూ.14వేల జరిమానాతోపాటు రూ.28,059 రికవరీకి ఆదేశాలను జారీ చేస్తున్నట్లు వెల్లడించారు. కాగా సామాజిక తనిఖీ ఉదయం నుంచి రాత్రి వరకు కొనసాగింది. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.చినమునయ్య, ఏపీఓ జయరాజు, ఈసీ వివేక్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

'బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బీజేపీ'

కేతేపల్లి: బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై అసెంబ్లీలో ఆమోదం తెలిపిన బీజేపీ.. మరోవైపు రాష్ట్ర గవర్నర్ ద్వారా బిల్లును ఆమోదం పొందకుండా అడ్డుకుంటోందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల ఆరోపించారు. గురువారం కేతేపల్లిలో నిర్వహించిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకలు, మండల కార్యదర్శి సీహెచ్.లూర్థుమారయ్య, కోట లింగయ్య ఎల్.రాజు, చెరుకు సత్తయ్య, చౌగోని నాగయ్య, శోభన్, వంగూరి వెంకన్న పాల్గొన్నారు.